ప్రజాశక్తి
గురువారం 2 మార్చి 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

సమస్యలపై ప్రశ్నించే గొంతుకలనే

శాసనమండలికి పంపించుకుందాం

- మొదటి ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్ అభ్యర్థులకే వేయాలి
- ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-చీరాల

ప్రజల సమస్యలపై శాసనమండలిలో మాట్లాడి.. వాటిని పరిష్కార దిశగా పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. బుధవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. మాట్లాడారు. అనంతరం పట్టణంలోని పలు పాఠశాలల్లో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించి సీఈసీ, సెంయిటెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. మాట్లాడారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తవుతున్నప్పటికీ జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయలేదని, తద్వారా నిరుద్యోగులు అందరూ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. విద్యారంగంలో పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయని ప్రాథమిక పాఠశాలలో ఉన్న మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూళ్లకి తరలించడం వల్ల ప్రాథమిక పాఠశాలలు బలహీనపడ్డాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజులకే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన సీఎం ఆపై గెలిచాక సిపిఎస్ రద్దు చేయకుండా జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తానని మాట మార్చారని అన్నారు. ఇతర రాష్ట్రాలలో సిపిఎస్‌ను రద్దు చేశారని.. ఆ విధంగా ఏపీలోనూ సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట యుటిఎఫ్ నాయకులు జె.వినయ్, బి.భిక్షాలు, ఎస్.కె.జానీబాషా, జెవివి నాయకులు కుర్రా రామారావు, ఎస్.కె.సుభాని, భాస్కర్‌రావు, సీఐటీయూ నాయకులు ఎన్.బాబురావు, టి.కష్ణమోహన్, కెవిపిఎస్ నాయకులు ఎల్.జయరాజు, కె.వీరాంజనేయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్, ఆర్య, కిరణ్, ఇతర ప్రజాసంఘాలు నాయకులు గాదె హరి హర్సరావు, ఎమ్.వెంకట్రావు, శీలం రవికుమార్, డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలపై గుది'బండ'



- రూ.50 పెరిగిన గృహ అవసర సిలిండర్
- రూ.350 పెరిగిన కమర్షియల్ సిలిండర్
- జిల్లా ప్రజలపై ఏటా రూ.68 కోట్ల భారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం డబుల్ ధమాకా షాక్ ఇచ్చింది. గ్యాస్ బండ ధరలు పెంచి గుదిబండగా మార్చింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.50 పెంచింది. వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌పై రూ.350.50 ధర పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మరోసారి భారం మోపింది. పెరిగిన ధరలతో జిల్లా ప్రజానీకంపై ఏటా రూ.68 కోట్ల భారం పడనుంది.

బిజెపి ప్రభుత్వం చెబుతున్న మాటలకు, చేస్తున్న పనులకు పొంతన లేకుండా పోతోంది. తాజాగా గ్యాస్ ధరలను పెంచి మరోమారు షాకిచ్చింది. ప్రకాశం జిల్లాలో హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసిఎల్ కంపెనీలకు చెందిన గ్యాస్ సిలిండర్లను ప్రజలు వినియోగిస్తున్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు ఎనిమిది లక్షల వరకు ఉండగా, వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు సుమారు 10 వేల వరకు ఉన్నాయి. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల సిలిండర్ ధర రూ.1100 ఉండగా తాజాగా 50 రూపాయలు పెంచటంతో సిలిండర్ ధర రూ.1150కి చేరుకుంది. వాణిజ్య అవసరాలకు వినియోగించే 18 కిలోల సిలిండర్ ధర ప్రస్తుతం రూ. 2303లు ఉండగా పెరిగిన ధరలతో రూ.2653కు చేరుకుంది.

ఏటా రూ.68 కోట్ల భారం

పెరిగిన గ్యాస్ ధరలతో జిల్లా ప్రజలకు ఏటా రూ.68 కోట్ల భారం పడనుంది. జిల్లా లో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ కనెక్షన్లు 8 లక్షలు ఉండగా రూ.50 పెరగటంతో నెలకు రూ.4 కోట్ల భారం పడనుంది. సంవత్సరానికి రూ.32 కోట్ల భారం పడుతోంది. వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు సుమారు 10 వేలు ఉండగా, రూ.350.50 పెరగటంతో నెలకు రూ.3.5 కోట్లు, సంవత్సరానికి రూ.36 కోట్లు భారం పడుతోంది.

పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్



పెంచిన గ్యాస్ ధరలను కేంద్రప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఒక వైపు నిత్యవసర వస్తువుల ధరలు నిత్యం పెరుగుతూ ఉంటే నియంత్రించాల్సిన ప్రభుత్వం గుడ్లప్పగించి చూస్తోంది. ధరలు తగ్గించకపోగా ప్రజల మీద విపరీతమైన భారాలు మోపటం మోడీ ప్రభుత్వానికే చెల్లింది. తక్షణమే ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి.. సబ్సిడీలు కొనసాగించాలి.

నిలిచిన రూ.17 కోట్ల బిల్లులు

- 10 నెలలుగా మంజూరు కాని వైనం
- బిల్లులు విడుదల కాక నిలిచిన ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ సేవలన్నింటినీ ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట ప్రభుత్వం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. బాపట్ల జిల్లాలోని 25 మండలాలలో రూ.40 లక్షల అంచనాలతో 401 సచివాలయాలు మంజూరయ్యాయి. రూ.21.80 లక్షల అంచనాలతో 317 రైతు భరోసా కేంద్రాలు, రూ.17.50 లక్షల అంచనాలతో 343 హెల్త్ క్లినిక్‌లు, రూ.19.26 లక్షల అంచనాలతో డిజిటల్ లైబ్రరి భవనాలు మంజూరయ్యాయి. రెండేళ్ళ క్రితమే రాష్ట్రప్రభుత్వం గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణాలను ప్రాధాన్యతా భవనాలుగా పేర్కొంటూ ఈ భవనాలన్నీ ఒకే ప్రదేశంలో నిర్మించడం వల్ల సేవలన్నీ ఒకే చోట లభిస్తాయన్న ఉద్దేశం మంజూరు చేసింది. కానీ జిల్లాలోని పలు మండలాల్లో ఒకే చోట ఇందుకు కావలసిన స్థలాల సేకరణలో అనేక అడ్డంకులు నెలకొన్నాయి. చివరికి ఆయా గ్రామాల్లో ఎక్కడ స్థలం లభిస్తే అక్కడ భవన నిర్మాణాలకు పూనుకున్నారు. ఈ భవన నిర్మాణ పనులన్నింటినీ దాదాపుగా వైసిపి నేతలు, ప్రజాప్రతినిధులే చేపట్టారు. అధికారంలో ఉన్నాం, బిల్లులు వెంటనే వస్తాయన్న నమ్మకంతో అప్పులు చేసి మరీ భవన నిర్మాణాలు ప్రారంభించారు. ఇలా ఒక్కొక్కరూ రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ వీరందరికీ ఒక్క బిల్లు మాత్రమే మంజూరైంది. అది కూడా అరకొరగా రూ.3 లక్షల వరకు వచ్చాయి. ఇలా గత 10 నెలలుగా బిల్లులు విడుదల కాకపోవడంతో భవన నిర్మాణ పనులన్నీ నిలిచిపోయాయి. జిల్లాలో సచివాలయాల భవనాలు 401కి గానూ 86 మాత్రమే పూర్తయ్యాయి. మరో 89 స్లాబ్‌లు వేశారు. రైతు భరోసా కేంద్రాలు 317కి గానూ 50 భవనాలు పూర్తయ్యాయి. 33 స్లాబ్‌లు వేశారు. హెల్త్ క్లినిక్‌లు 343 మంజూరు కాగా 29 మాత్రమే పూర్తయ్యాయి. 41 భవనాలకు స్లాబ్‌లు వేశారు. డిజిటల్ లైబ్రరీ భవనాలు 140 మంజూరు కాగా రెండు మాత్రమే పూర్తయ్యాయి. మిగతావి ▶ 2లో



యద్దనపూడిలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనం

గంజాయి కేసులో

సుబ్బారావు గుప్తా అరెస్టు

గతంలో 'బాలినేని'పై విమర్శలు చేసిన 'సోమిశెట్టి'

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం



సుబ్బారావు గుప్తా (ఫైల్)

నగరంలోని వైసిపిలోని రెబల్ కార్యకర్తగా ఉన్న సోమిశెట్టి సుబ్బారావు గుప్తాపై తాలూకా పోలీస్ స్టేషన్‌లో గంజాయి అక్రమ రవాణా కేసు నమోదైంది. ఆయనను పోలీసులు అరెస్టు చేసి.. విచారిస్తున్నారు.

పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక వెంకటేశ్వర కాలనీ అడ్డరోడ్డు వద్ద ఉన్న టీ స్టాల్ వద్ద పోలీసులు ఉండగా సుబ్బారావు గుప్తా మోటార్‌సైకిల్‌పై వెంకటేశ్వర కాలనీ వైపు నుంచి ఒంగోలు వైపు వస్తున్న సమయంలో పోలీసు వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు సుబ్బారావు గుప్తాను వాహనంతో సహా పట్టుకొని విచారించగా.. అతను తన వద్ద బండిలో ఉన్న సంచిలో గంజాయి ఉందని, అందుకే పారిపోతున్నానని చెప్పాడు. దీంతో తాలూకా పోలీస్ వారు ముద్దాయి వద్ద ఉన్న గంజాయి సంచిని చూడగా అందులో ఒక కిలో ఐదు గ్రాములు గంజాయి ఉంది. పోలీసులు గంజాయి ఉన్న సంచిని స్వాధీనం చేసుకొని సోమిశెట్టి సుబ్బారావు గుప్తాపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. సుబ్బారావు గుప్తాపై గతంలో కూడా ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 81/ 2022 యుఎస్ ఎస్‌సి/ఎస్‌టి సెక్షన్ క్రింద కేసు నమోదై ఉందని, కేసు పూర్తి విచారణ చేస్తున్నామని డీఎస్పీ నాగరాజు తెలియ జేశారు.

గతంలో గుప్తా పై దాడి..

గతంలో చాలాసార్లు ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డిపై సుబ్బారావు గుప్తా విమర్శలు చేశారు. దీంతో బాలినేని అనుచరుల నుంచి అతనికి బెదిరింపులు రావడంతో గుప్తా గుంటూరు వెళ్లి తలదాచుకున్నాడు. బాలినేని అనుచరులు సుభాని.. అతని గ్రూపు గుంటూరులోని లాడ్జీలో సుబ్బారావు గుప్తాపై దాడి చేశారు. ఈ దాడి విషయం సోషల్ మీడియాలో ▶ 2లో

టీకాల వివరాలు నమోదు చేయాలి

సంతనూతలపాడు రూరల్ : వైద్య ఆరోగ్య సిబ్బంది మాతా, శిశు సంరక్షణ సేవలు, టీకాల వివరాలను ఎప్పటికప్పుడు ఎంసిపి కార్డులో నమోదు చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షకులు టి.రాజు తెలిపారు. మండల పరిధిలోని వేములపాడు ఆరోగ్య కేంద్రం పరిధిలోని పి.తక్కెళ్ళపాడు, బొడ్డువానిపాలెం, మంగమూరు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా బాలింతల వద్ద ఉన్న ఎంసిపి కార్డులను తనిఖీ చేశారు. పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాల వివరాలను తప్పనిసరిగా ఎంసిపి కార్డు నందు నమోదు చేయాలని సూచించారు. టీకాల సమయంలో కార్డు వెంట తీసుకుని వెళ్లాలని చిన్నారుల తల్లులకు సూచించారు. ఎంసిపి కార్డు నిర్వహణపై ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం.సుమన్ కుమార్, హెచ్ఇఒ జి.నాగేశ్వరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాయికృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు కళావతి,సుభాషిణి,ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

కలెక్టర్ విజయకృష్ణన్



మాట్లాడుతున్న కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో రెవెన్యూ, పోలీసు అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సజావుగా నిర్వహించాలన్నారు. పోలింగ్ నిర్వాహణకు సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ౘ.పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈనెల 5లోపు ఓటరు స్లిప్స్‌లు పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. తాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎంపిడిఒలను ఆదేశించారు. ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఆదనపు ఎస్‌పి మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి కె.లక్ష్మీ శివ జ్యోతి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, బాపట్ల డిఎస్‌పి శ్రీనివాసరావు చీరాల డిఎస్‌పి శ్రీకాంత్, తహశీల్దారు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

బుక్ డిపాజిట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండల పరిధిలోని గురిజేపల్లి గ్రామంలో బుక్ డిపాజిట్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించినట్లు గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. బుక్ డిపాజిట్ సెంటర్‌లో దినపత్రికలు, విజ్ఞానాన్ని సమకూర్చే పుస్తకాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గుంటి పెద్దబ్బాయి, మాజీ సర్పంచి దమ్ము శ్రీను, పంచాయతీ కార్యదర్శి ఎన్ బ్రహ్మానాయుడు, నూతలపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలతో మేథస్సు



సైన్సు ప్రాజెక్టులను పరిశీలిస్తున్న వెంకటేశ్వరావు

ప్రజాశక్తి -చీరాల

సైన్స్ ప్రయోగాలతో విద్యా ర్థులకు మంచి మేథసుఉస లభిస్తుందని గౌతమి విద్యాసంస్థల అధినేత ఎం. వెంకటేశ్వం రావు తెలిపారు. మండల పరిధిలోని ఈపూరుపాలెం తేజ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను బుధవారం నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్సుప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో కీర్తి వెంకటరావు, ఉపాధ్యాయులు సాయి ౹కుమార్, విజయేశ్వరి, పాల్గొన్నారు.

మేదరమెట్ల : సైన్స్ డే సందర్భంగా మేదరమెట్లలోని సెయింట్ అర్నాల్డ్స్, సెయింట్ జోసెఫ్ అద్దంకి, మేదరమెట్ల స్కూల్‌లో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సైన్సు ఎగ్జిబిషన్‌ను ఎఎస్ఐ మాహ్మద్,కె.స్టాలిన్ ,అనిల్‌కుమార్ సందర్శించారు. అనంతరం వారు విద్యా ర్థులతో మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆసరాగా చేసుకుని ఒక్క విద్యార్థి అయినా సైంటిస్ట్‌గా ఎదిగితే అది దేశానికి గర్వ కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆర్నాల్డ్స్ స్కూల్ ప్రధానోపా ధ్యాయుడు, కరస్పాండెంట్ ఫాదర్ ఆరోగ్య దాస్ ,ఫాదర్ రాజశేఖర్, ఫాదర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రేపల్లె : ఈనెల 10 11 12 తేదీల్లో విశాఖపట్నం జిల్లా ఎలమంచిలిలో రాష్ట్రస్థాయి తైక్వాండో టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్ పాల్గొనేందుకు పట్టణంలోని కింగ్స్ వే అకాడమీ చెందిన 22 మంది విద్యా ర్థులు ఎంపికైనట్లు అకాడమీ ఫౌండర్ కె. జగన్ మోహన్ రావు తెలిపారు. 14 మంది బాలికలు, 8 మంది బాలురు రాష్ట్రస్థాయిపోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

గంజాయి కేసులో సుబ్బారావు గుప్తా అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

అప్పట్లో వైరల్ అయ్యింది. రాష్ట్రస్థాయిలో ఆర్యవైశ్య నాయ కులు గుప్తాకు అండగా రావడంతో వైసిపి ముఖ్య నేతలు సమస్య తీవ్రం కాకుండా చర్యలు తీసుకున్నారు. ఈ ఘటన తర్వాత కూడా బాలినేని కుమారుడు ప్రణీత్‌రెడ్డిపై నగరంలో భూకబ్జాలు, ఇతర అంశాలపై సుబ్బారావు గుప్తా ఆరోపణలు చేస్తూనే ఉన్నాడు. వైసిపి ముఖ్యనేతలకు వ్యతిరేకంగా సుబ్బారావు గుప్తా ఢిల్లీలోనూ నిరసన తెలిపారు. కేంద్రంలోని పెద్దలనూ కలిశారు. రెండు రోజుల క్రితం బాలినేని కుమారుడు ప్రణీత్‌రెడ్డిపై తీవ్రమైన విమర్శలు చేశాడు. ఈ నేపథ్యంలో గంజాయి కేసులో సుబ్బారావు గుప్తాపై కేసు నమోదు చేసి.. అరెస్టు చేయటం చర్చనీయాంశమైంది.

నిలిచిన రూ.17 కోట్ల బిల్లులు

(మొదటిపేజీ తరువాయి)

అసలు ప్రారంభమయిన జాడ లేదు. బిల్లులు నిలిచిపోవడంతో భవన నిర్మాణాలు చేపట్టిన వారు ఎక్కడికక్కడ అలాగే వదిలేశారు. ఇలా జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా బిల్లులు పెట్టి నిలిచిపోయిన మొత్తం నగదు రూ.17 కోట్ల వరకు ఉందని చెబుతున్నారు. ఇవికాకుండా బిల్లులు చేయకుండా ఉన్న మొత్తాలు కూడా రూ.3 కోట్ల వరకు ఉంటుందని తెలుస్తోంది. బిల్లులు విడుదల చేయకుండా వీటిని ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలుగా పేర్కొంటూ వీటిని త్వరితంగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఒత్తిడి చేయడం పరిపాటి అయ్యింది. జిల్లా కలెక్టర్ కూడా తరచుగా సమీక్షలు జరుపుతూ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని అదేశాలిస్తున్నారు. పెండింగ్ బిల్లులు మంజూరు చేయకుండా భవన నిర్మాణాలు ఎలా పూర్తి అవుతాయని పనులు చేపట్టిన నేతలు ప్రశ్నిస్తున్నారు. గ్రామ ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలూ అందుతాయన్న ఉద్దేశంతో అప్పులు తెచ్చి భవన నిర్మాణాలు చేపట్టి తాము అప్పుల పాలయ్యామని వారు వాపోతున్నారు. ప్రభుత్వం త్వరితంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చెయ్యాలని కోరుతున్నారు.

మార్టూరులో క్షుద్రపూజల కలకలం

- ఘటనా స్థలంలో ఓ కుటుంబం ఫొటో, చిన్నారి దుస్తులు లభ్యం
- భయభ్రాంతులకు గురైన రామ్‌నగర్ వాసులు

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

ప్రపంచం ఆధునిక పరిజ్ఞానం వైపు పరుగులు పెడుతుంటే కుటుంబాలపై వ్యక్తిగత కక్షలు పెంచుకుని మూఢ నమ్మకాలతో కొంతమంది క్షుద్రపూజలు నిర్వహించారు. ఈ ఘటన స్థానిక శ్రీ చైతన్యస్కూల్‌కు వెనుక వైపున ఉన్న రామ్ నగర్‌కాలనీ వద్ద బుధవారం వెలుగుచూసింది. దీంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ ఘటన మార్టూరులో కలకలం రేపింది.ఘటనా స్థలం వద్ద చిన్నారి దుస్తులు, నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు ఇతర సామగ్రి లభ్యమయ్యాయి.


ఘటనా స్థలం వద్ద పడిఉన్న సామగ్రి

దంపతులు, చిన్నారి ఉన్న ఫొటోపై కుంకుమ, నిమ్మకాయలు పెట్టి, పక్కన బాలికలకు సరిపడే రెడీమేడ్ దుస్తులు ఉంచి పూజలు నిర్వహించిన ఆనవాళ్లు ఘటనా స్థలంలో కనిపించాయి. ఫొటో వెనుక 08260070044 ఫోన్ నంబర్ రాసి ఉంది. ఆ నంబర్ కి ఫోన్ చేసి వివరాలు రాబట్టే ప్రయత్నం చేయగా సదరు వ్యక్తి తమది ఒడిస్సా రాష్ట్రమని హిందీలో మాట్లాడి రాంగ్‌నంబర్ అంటూ పెట్టేయడం విశేషం.. ఫొటోను పరిశీలించిన స్థానికులు ఆఫొటో లోని వ్యక్తులు తమ ప్రాంతానికి చెందిన వారు కాదని చెబుతున్నారు. గత కొద్దీ కాలంగా మార్టూరు పట్టణానికి చెందిన కొంత మంది వ్యక్తులు ఇలాంటి క్షుద్రపూజల పేరుతో అమాయకులను దోచుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓ కార్పొరేట్ సంస్థకు చెందిన పాఠశాలకు అతి సమీపంలో జనావాసాల మధ్య క్షుద్ర పూజలు నిర్వహించడం పట్ల స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవు తున్నారు. పోలీసులు స్పందించి క్షుద్రపూజలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రొయ్యల మేత దుకాణంలో చోరీ..

- రూ.2 లక్షలు దోచుకెళ్లిన దుండగులు
- ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరించిన క్లూస్ టీం

ప్రజాశక్తి-టంగుటూరు

గుర్తుతెలియని దుండగలు రొయ్యలమేత దుకాణం పైకప్పు రేకును తొలగించి రూ.2.10 లక్షల నగదును అహరించారు. ఈ ఘటన స్థానిక అనంతవరం రోడ్డులోని భాష్యం హై స్కూల్ వెనుక వైపునున్న శ్రీ శ్రీనివాస ఆక్వా ఫీడ్స్ హోల్ సేల్ రొయ్యల మేత దుకాణంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. దుకాణం యజమాని దివి పూర్ణచంద్రరావు, పోలీసుల కథనం ప్రకారం... పూర్ణచంద్రరావు రోజులాగే దుకాణాన్ని మూసి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని


దుకాణంలో పరిశీలిస్తున్న పోలీసులు

దుండగులు దుకాణం పైపు కప్పు రేకును కత్తిరించి లోనికి ప్రవేశించారు. బీరువాలోని నగదుతో పాటు క్యాష్ కౌంటర్‌లోని నగదు కలిపి మొత్తం రూ.2.10లక్షలు అపహరించారు. సమాచారం అందుకున్న ఒంగోలు క్లూస్ టీం బందం ఎస్ఐ పి శరత్ బాబు ఆధ్వర్యంలో ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరించారు. తరచూ దుకాణానికి వచ్చే వారే ఈఘటనకు పాల్పడి ఉంటారని నిర్వాహకులు అనుమానిస్తున్నారు. భాష్యం స్కూల్ పరిసరాలు, ఆక్వా


ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం

దుకాణం ఆవరణలోని సిసి కెమేరాల పుటేజీ ఆధారంగా నిందితులను త్వరలో పట్టు కుంటామని పోలీసులు తెలిపారు. ఇటీవల రెండు రోజుల క్రితం ఇదే ప్రాంతంలోని ఆలకూరపాడు రోడ్డు జగనన్న కాలనీలో షేక్ షబానా నివాసంలో దొంగలు పడి బంగారం, నగదు దోచుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.


నగదు అందజేస్తున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాబూరావు

చదువుతో ఉన్నత భవిష్యత్తు

ప్రజాశక్తి- చీరాల

చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని, విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఐ.బాబూరావు తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కోసం రూ.25 వేల నగదును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఇంటికి వెళ్లి సమయాన్ని వథా కాకుండా ఉండేందుకు కొన్ని సంవత్సరాలుగా భోజనాన్ని అందించడం అభినందనీయమన్నారు. అందులో భాగంగానే తన వంతుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట చెప్పారు. ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిచ్చారు.ఈ సందర్భంగా దాత బాబూరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకష్ణ, కష్ణమూర్తి, కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్, జి.పుష్పరా తదితరులు పాల్గొన్నారు.

మహిళ హత్య కేసులో నిందితులు అరెస్టు

వివరాలు వెల్లడించిన డిఎస్‌పి నాగరాజు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

బైక్‌పై వెళుతున్న లక్ష్మీరమ్య అనే మహిళను కారుతో ఢీకొట్టి హత్యచేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు డిఎస్‌పి యు.నాగరాజు తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి వివరాలు వెల్లడించాడు. డిఎస్‌పి కథనం ప్రకారం... పశ్చిమ గోదావరి జిల్లా జోగన్నపాలెం మండలం రెందులూకు గ్రామానికి చెందిన లక్ష్మీ రమ్య ఉద్యోగ రీత్యా ఒంగోలులో ఉంటుంది. స్థానిక మంగమూరు రోడ్డుకు చెందిన వడ్లమూడి శ్రీనివాసరావు జాబ్ కన్సల్‌టెన్సీ నిర్వహిస్తున్నాడు. లక్ష్మీరమ్య అతని వద్ద అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరింది. ఈ క్రమంలో వారి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. రెండు సంవత్సరాల వరకూ ఇద్దరూ కలసి వ్యాపారాలు నిర్వహించారు. అనంతరం వారి మధ్య ఆర్థిక పరమైన విబేధాలు వచ్చాయి. దీంతో విడి విడి వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో లక్ష్మీరమ్య శ్రీనివాసరావును దూరంగా పెట్టింది. దీంతో శ్రీనివాసరావు ఆమెపై కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. అందు కోసం తమ అపార్టుమెంట్ నివాసముంటున్న వెంకటేశ్వరరావుతో కలిసి శ్రీనివాసరావు పథకం రచించాడు. పథకంలో భాగంగా గత నెల 20న శ్రీనివాసరావు కోర్టు వాయిదా కోసం హైదరాబాదు వెళ్లాడు. రాత్రి 7.30 గంటల సమయంలో ఒంగోలు వచ్చి


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి నాగరాజు

మంగమూరు రోడ్డులోని మర్రిచెట్టు వద్ద కాపు కాశాడు. లక్ష్మి రమ్య ఆఫీస్ నుంచి రాత్రి 9,30 సమయంలో స్కూటీపై ఇంటికి బయలు దేరింది. ఆమెను వెంబడించి జనసంచారం లేని అల్లాపురం వెంచర్ వద్ద కారుతో వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టాడు. దీంతో లక్ష్మిరమ్య అక్కడికక్కడే మృతి చెందింది. తొలుత పోలీసులు ప్రమాదంగా భావించి కేసు నమోదు చేశారు. అనంతరం లోతుగా దర్యాప్తు చేసి పథకం ప్రకారం హత్య చేసినట్లుగా నిర్ధారించారు. నిందితులను అరెస్టు చేశాడు. నిందితుడు శ్రీనివాసరావుపై గతంలో మూడు కేసులు ఉన్నట్లు డిఎస్‌పి తెలిపారు. మహిళ హత్యకేసును చేధించిన తాలూకా సిఐ వి.శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ అంకమ్మ, హెచ్‌సి కె.రామకృష్ణ, కానిస్టేబుల్ రవికుమార్‌ను ఈ సందర్భంగా ఎస్‌పి మల్లిక గర్గ్ అభినందించారు.

యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బైక్‌ను లారీ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మార్టూరు సమీపంలోని డేగరముడి అడ్డ రోడ్డు వద్ద బుధ వారం చోటు చేసుకుంది. ఎఎస్ఐ మహ్మద్ బాషా కథనం ప్రకారం... మార్టురుకు చెందిన చందోలు హాసన్ బడా బైకుపై డేగరముడి వైపు సర్వీస్ రోడ్డులో వెళుతుండగా వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొంది. దీంతో హాసన్ బడా కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

యువకుడిని గాయపరిచిన దొంగ

ప్రజాశక్తి-యద్దనపూడి

మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో బుధవారం పట్టపగలే దొంగ ఓ ఇంట్లోకి దూరాడు. గ్రామానికి చెందిన రావి తిరుమలేశ్వరరావు ఇంటిల్లోకి దొంగ దూరాడు. ప్రక్క గదిలో నిదిస్తున్న తిరుమలేశ్వరరావు కుమారుడు అజయ్ గడితీసిన శబ్దాన్ని గుర్తించి బయటకు వచ్చాడు. దీంతో దొంగ అతని చేతిపై గాయం చేసి పారిపోయాడు. అజయ్ ఇంటి చుట్టుప్రక్కల వారిని పిలిచి దొంగ ఆచూకీ కోసం గాలించారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.

ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-మద్దిపాడు

స్థానిక బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు బుధవారం ముగిశాయి. మిగిసినవి. ఈ సందర్భంగా చైతన్య భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సిహెచ్. కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. శిక్షణకు రాలు డాక్టర్ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీషు విద్యార్థులకు పరీక్షల్లోనే కాక నిజీవితంలో కూడా విద్యార్థులకు ఉపయోగపడతాని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టల్ వార్డెన్ శ్రీరామానంద్ పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-చీరాల

ఐక్యమత్యంతో మెలడగం వల్ల సామాజికవర్గం అభివద్ధి చెందుతుందని ఎంఆర్‌పిఎస్ ప్రతినిధులు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ పిలుపు మేరకు ఎస్‌సి రిజర్వేషన్లు వర్గీకరణ సాధనకోసం 2009లో చేపట్టిన ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ ముక్కోణం పార్క్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు నాయకులు మాట్లాడుతూ అమరవీరులు త్యాగాలు మరువలేనివని తెలిపారు. నేటి యువతరం కలసికట్టుగా మాదిగ సామాజికవర్గ అభివద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య మాదిగ, సాయి మాదిగ, మనోహర్, ప్రసాద్, అప్పారావు, దుడ్డు రాంబాబు, దినేష్, డేవిడ్, చిన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండుపూటల పని విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు)

ఉపాధి హామీ పథకంలో రెండు పూటల పనివిధానాన్ని రద్దు చేయాలని కొల్లూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బి.సుబ్బారావు కోరారు. ఉపాధి హామీ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం గత ఏడాది రూ. 90 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ. 60 వేల కోట్లు మాత్రమే కేటాయించినట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికే నిధులు తగ్గించినట్లు తెలిపారు. పెరిగిన ఎండల దష్ట్యా రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయ్యాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎంపిడిఒ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,శివమ్మ,దేవ కారుణమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఇఒ రామారావు

పాఠశాలల సందర్శన తప్పనిసరి డిఇఒ రామారావు

ప్రజాశక్తి-పర్చూరు

పాఠశాల సముదాయ ఛైర్మన్లుగా ఉన్న ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని అన్ని పాఠశాలలను విధిగా సందర్శించాలని డిఇఒ రామారావు ఆదేశించారు. పర్చూరు మండల పరిషత్ కార్యాలయంలో నియోజవకర్గ పరిధిలోని ఎంఇఒలు, పాఠశాల సముదాయ ఛైర్మన్లు, ఎపిఎం, సిఆర్పిలతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పెంచటమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలకు చెందిన కార్యకలా పాలకు సంబంధించిన బాధ్యతలు మాత్రమే ఉపాధ్యా యులకు ప్రభుత్వం అప్పగిస్తుందని గుర్తించాలన్నారు. ఎంఇఒలు కొన్ని ఉన్నత పాఠశాలలను సందర్శించాలన్నారు. ఉప విద్యాశాఖాధికారులు 90 శాతం ఉన్నత పాఠశాలలను సందర్శించాలని తెలిపారు. తాను ఆకస్మికంగా పరిశీలిస్తామన్నారు.పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టిపెడితే మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందన్నారు. పాత గుంటూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు జడ్పి నిధులు కేటాయించాలన్నారు. పాత ఒంగోలు జిల్లా పరిధిలోని 13 మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో విద్యార్థులకు దాతల సహకారం తీసుకోవాలని సూచించారు. ఎపిఎంలు నాడు-నేడు పనులను పర్యవేక్షించాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు సంక్షేమ సహాయకుడు, సచివాలయ సిబ్బంది సేవలను ఉపయోగించుకోవాలన్నారు. నాడు- నేడు జిల్లా నోడల్ అధికారి, యద్దనపూడి ఎంఇఒ సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి పనులకు కేటాయించిన సిమెంట్ పాడవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు పది రోజుల్లో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. మార్టూరు మండలంలో రూ.5 లక్షల బిల్లులను ఆర్డబ్ల్యుఎస్ అధికారులు అప్లోడ్ చేయటం లేదని ఎంఇఒ తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో డిఇఒ మాట్లాడారు. తన వద్ద పెండింగ్ లేదని ఎఇ ఫోన్లో సమాధానం చెప్పారు. తనను కలిసి వివరణ ఇవ్వాలని డిఇఒ రామారావు ఎఇకి సూచించారు.



ప్రచారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-సంతమాగులూరు

ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని పుట్టావారిపాలెం గ్రామంలో ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పల్నాడు జిల్లా నాయకుడు కె. హనుమంత రెడ్డి మాట్లాడుతూ శ్రమజీవుల, కష్టజీవుల గొంతుకను శాసనమండలిలో వినిపించడానికి పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి బాబు రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్మిక సమస్యలను గురించి మాట్లాడాలంటే పిడిఎఫ్ అభ్యర్థుల విజయం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు, కొండలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులు పెరగడంతో ...

గిట్టుబాటు కాని వరి సాగు

రైతులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - పంగులూరు

మాగాణి రైతులకు ఈ ఏడాది కూడా నష్టాలు తప్పేలా లేదు. సాగునీరు పుష్కలంగా లభించింది. వాతావరణం కలిసి వచ్చినందున ఈ సంవత్సరం దాన్యం దిగుబడి కొంత మెరుగ్గానే ఉంది. అయితే వ్యవసాయ ఖర్చులు పెరగడం వల్ల అధిక దిగుబడి వచ్చినా రైతుకు ఫలితం కనబడటం లేదు. పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఏడాది మండలంలో 600 ఎకరాల్లో మాగాణి సాగు చేశారు. రామకూరు ,కొండమంజులూరు, కోటపాడు, పంగులూరు ,కళ్ళం వారి పాలెం, మొదలైన గ్రామాల్లో మాగాణి సాగు చేశారు. గతంలో సాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండేది .ఈ ఏడాది సాగునీటి సరఫరా సక్రమంగానే జరిగింది. దీనికి తోడు వాతావరణం కూడా అనుకూలించింది. పంటకు ఎలాంటి చీడపీడలు ఆశించకపోవడం దిగుబడి ఆశాజనకంగానే వచ్చింది. మూడు పిడికిళ్ళు (1001)రకం ధాన్యం ఎకరాకు 30 బస్తాల నుంచి 35 బస్తాల దిగుబడి వస్తుంది .ధర బస్తా (75 కేజీలు) రూ.1.300 పలుకుతుంది. ఈ ధర ప్రకారం



వరి ధాన్యాన్ని కాటా వేస్తున్న రైతులు

ఎకరాకు సుమారు రూ. 45 వేలు వస్తుంది. వస్తున్నాయి. అయితే ఎరువులు ,వ్యవసాయం ,కూలి పనులు ఖర్చులు విపరీతంగా పెరిగినట్లు తెలిపారు. ఎకరాకు రెండు బస్తాలు డిఎపి వాడాలి. గత సంవత్సరం డిఎపి బస్తా రూ. 1,250ఉండగా ,ఇప్పుడు రూ.1,400కు పెరిగింది. 14:35:14 ఎరువులు బస్తా గతంలో రూ.1,350 ఉండగా, ఇప్పుడు రూ.1,500 చేరింది. కోతకూలి ఎకరాకు రూ. 4,500 , కట్టివేత్తకు రూ.3 వేలు, నూర్పిడికి రూ. 3,000,న ట్రాక్టర్ ఖర్చు రూ. 1,500, రోటవేటరు రూ. 3,000, దమ్ముకు రూ.3,000, నాటు ,పురుగుమందులు, కలుపు, కౌలుతో కలిపి ఎకరానికి రూ. 50 వేల పెట్టుబడి అవుతుంది. ఒకప్పుడు మాగాణి సాగును విపరీతంగా చేసే రైతులు నష్టాలు భరించలేక వాణిజ్య పంటల వైపు దృష్టి సారించారు. ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధరలను ప్రకటించి, కొనుగోలు చేయకపోతే ఈ కొద్దివిస్తీర్ణం కూడా మాయమయ్యేపరిస్థితి ఉందని పలువురు రైతులు చెబుతున్నారు.

వరి సాగు గిట్టుబాటు కావడం లేదు

సంధి పోగు రమణయ్య : మాగాణి రైతు



ఈ ఏడాది ఎకరా 60 సెంట్లలో మాగాణి సాగు చేశాను. 45 బస్తాల దిగుబడి వచ్చింది. పెట్టుబడి ఖర్చులు చాలా ఉన్నాయి. ఈ సంవత్సరం బాగా పండిందని అనుకుంటున్నా ,ఎక్కడా పైసా మిగిలే పరిస్థితి కనబడటం లేదు. సొంత పొలం కావడంతో దానికి దానికి సరిపోయాయి. కౌలు పొలం అయితే నష్టం తప్పేదికాదు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 40 పోలింగ్ కేంద్రాలు

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించిన కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బాపట్ల జిల్లాలో 40 పోలింగ్ బూత్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. విజయకృష్ణన్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా బుధవారం వీడియో సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వీడియో సమావేశానికి హాజరైన కలెక్టర్ జిల్లాలో పరిస్థితులపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వివరించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల కోసం 27 పోలింగ్ బూత్లు, ఉపాధ్యాయ ఓటర్ల కోసం 13 పోలింగ్ బూత్లు ఏర్పాటు చేశామన్నారు. 28,179 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఓటర్లకు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికల సామగ్రి కొనుగోలు కోసం జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కమిటీ



వీడియో సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పి, జేసీ

ఆమోదం మేరకు కొనుగోలు ప్రక్రియ చేపట్టామన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి సమగ్ర ప్రణాళిక రూపొందించామన్నారు. ఎన్నికల బూతుల్లో ఎన్నికల సరళిని పర్యవేక్షించడానికి వెబ్ క్యాస్టింగ్ పనితీరుపై ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ నెల 3న ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోసం సిసి కెమెరాలు కూడా జిల్లాకు అందాయని, వాటిని త్వరగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేస్తామన్నారు. గత అనుభవాల దష్ట్యా తొమ్మిది సమస్యాత్మక, తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకునేలా అధికారులకు పలు సూచనలు చేశామని రాష్ట్ర ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ వివరించారు. ఎస్పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా 600 మంది పోలీసులను బందోబస్తు కోసం నియమించామన్నారు. 13 స్ట్రైకింగ్ ఫోర్స్, ప్లటూన్లను కూడా నియమించామన్నారు. గన్ లైసెన్స్ పొందిన 22 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎన్నికలు జరిగే ఆయా మండలాల సరిహద్దులలో స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బందాల నిఘా నిరంతరం కొనసాగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, డిఆర్ఒ జిల్లా కె. లక్ష్మీశివజ్యోతి పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు : ఎస్పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగాలని, భద్రత ఏర్పాట్లను సమర్ధవంతంగా అమలు చేయాలని ఎస్పి వకుల్ జిందాల్ అధికారులకు సూచించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో పాత ప్రకాశం జిల్లా పరిధిలోని పోలీసు అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై విస్తతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ఎక్కడ చట్టాన్ని అతిక్రమించ కూడదని, ఎన్నికలకు ముందు రోజు నుంచి అనగా ఈనెల 12 నుంచి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. బందోబస్తు విధులలో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేకంగా సూచనలు చేయాలని ఎస్పీ చెప్పారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో 100 మీటర్ల లోపు అభ్యర్థులు ఎలాంటి ప్రచారం చేయకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో పాత నేరచరిత్ర లేని



మాట్లాడుతున్న ఎస్పి వకుల్ జిందాల్

వారే ఏజెంట్లుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చీరాల ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ప్రత్యేక గార్డు ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి పి. మహేష్ , చీరాల డిఎస్పి పి. శ్రీకాంత్ , బాపట్ల డిఎస్పి ఎ. శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్‌స్పెక్టర్ బాల మురళీకష్ణ , అడ్మిన్, వెల్ఫేర్ ఆర్ఐలు , సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



పింఛన్లు అందజేస్తున్న మంత్రి నాగార్జున

పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు)

పేదల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. కొల్లూరు గ్రామంలో లబ్ధిదారులకు బుధవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు , గృహ సారథులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో ఎంపిపి డివి. లలితకుమారి లబ్ధిదారులను పింఛన్లు పంపిణీ చేశారు.


రక్తదానం చేసిన వారికి జ్యూస్ అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-గిద్దలూరు

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. రాచర్ల మండలం, రాచర్ల పార్క్ ఆవరణలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే రక్తదానంతో ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చున్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారనే విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి వ్యాధులూ వ్యాపించవన్నారు. మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఆపద సమయాల్లో ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని, యువత రక్తదానం చేసేందుకు ముందుకురావాలన్నారు. రక్తదానం చేసిన వారిని అభినంధించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాచర్ల మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు బాసటగా సంక్షేమ పథకాలు..

వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి

ప్రజాశక్తి-టంగుటూరు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతగానో ఆర్థిక భరోసాను ఇస్తున్నాయని వైసీపీ కొండపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. బుధవారం టంగుటూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలలో వరికూటి విస్తతంగా పర్యటించారు. తొలుత పంచాయతీ పరిధిలోని పలు సచివాలయాల కన్వీనర్లు, వారి క్లస్టర్ల పరిధిలోని వాలంటీర్ల సహాయంతో గడప గడపకూ వెళ్లి అవ్వ, తాతల రూ.2750లు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు. స్థానిక ఆలకూరపాడు రోడ్డులోని జగనన్న కాలనీ లబ్ధిదారులు పలువురితో మాట్లాడారు. గహ నిర్మాణానికి సంబంధించి బిల్లులు ఎలా వస్తున్నాయి.? మెటీరియల్ ఎక్కడ నుండి తెస్తున్నారు..? నిర్మాణంలో వారు


లబ్ధిదారులతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీ పరిధిలోని 4వ సచివాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైసీపీ సీనియర్ నాయకులు బీనీడి ఉదయ్ కుమార్, హౌసింగ్ ఏఈ పఠాన్ రియాజ్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వేసవికి ముందే వరిగడ్డికి గిరాకీ

ఎకరం పొలంలోని వరిగడ్డి రూ.18 వేలు

ప్రజాశక్తి-పిసిపల్లి

వేసవికి ముందే వరిగడ్డికి డిమాండ్ పెరిగింది. వేసవిలో ధరలు విపరీతంగా పెరుగుతాయని ముందుగానే పశుపోషకులు జాగ్రత్త పడి ఎకరం పొలంలోని వరి గడ్డిని కొనుగోలు చేస్తున్నారు. ఎకరం పొలంలో వరిగడ్డి రైతులు రూ.18 వేలకు అమ్ముతున్నారు. ట్రాక్టర్‌లో గడ్డి వేసేందుకు రూ.2వేలు చెల్లించాల్సి ఉంది. ట్రాక్టర్ బాడుగ మరో రూ.2 వేలు అవుతోంది. వరి గడ్డి ఇంటికి చేరిన తరువాత వామి వేసేందుకు మరో రూ.3 వేలు ఖర్చులవుతున్నాఇయ. ఈ విధంగా ఎకరంలోని వరి గడ్డ ఇంటికి చేరేసరికి సుమారు రూ.25 వేలు అవుతోంది. అది కూడా మండలంలోని గ్రామాల వారికే. ఇతర ప్రాంతాల నుండి తెచ్చుకుంటే రవాణా ఛార్జీలు అదనం. మండలం మొత్తం మీద తలకొండపాడు, పాలేటిపల్లి, బుడ్డారెడ్డిపల్లి తదితర గ్రామాలలో వరి సాగు చేస్తున్నారు. మండలంలోని దాదాపు 60శాతం ప్రజలు పాడిపరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నారు. పిల్లలు వలసలు వెళ్లినప్పటికీ వృద్ధులు కూడా ఒకటి లేదా రెండు గేదెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అన్ని గ్రామాల్లో వరి



సాగు చేయకపోవడం వల్ల వరి గడ్డికి డిమాండ్ పెరిగింది. గతంలో మే, జూన్ నెలల్లో వరి గడ్డి ధరలు పెరిగేవి. అయితే ఈ ఏడాది మాత్రం శివరాత్రి దాటినప్పటి నుండే డిమాండ్ పెరిగింది. గతంలో బత్తాయి, నిమ్మ లాంటి పండ్ల తోటలు విరివిగా ఉన్నప్పుడు ఎండుగడ్డి కోసం ఎదురుచూసేవారు కాదు. పంటల తోటల సాగు తగ్గడం, వరి సాగు తగ్గడం, రాగి, జొన్న, సజ్జ పంటల సాగు నామమాత్రంగా ఉండడంతో ఎండు గడ్డికి డిమాండ్ పెరిగింది.

హాస్టల్ మారిన విద్యార్థినులు

- అధికారుల రాకతో కదలిక - వద్దంటూ.. బెదిరించిన సస్పెండయిన వార్డెన్

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ విద్యార్థినులు ఉన్న హాస్టల్ నుంచి మండల కాంప్లెక్స్‌లో ఉన్న బీసీ కళాశాల హాస్టల్‌కు మంగళవారం తరలివెళ్లారు. గత నాలుగు రోజుల క్రితం ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినులు హాస్టల్‌లో వసతులు, భోజనంపై ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో. హాస్టల్ వార్డెన్ జగదీశ్వరిని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సస్పెండ్ చేశారు. ఆ సస్పెన్షన్ ఆర్డర్లు తీసుకోకపోవడంతో బుధవారం నాడు పత్రికల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాలు గోడకే అంకితం.. అంటూ పత్రికలో వార్తలు రావడంతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ జిల్లా అధికారులను కలిసి హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేసినా విద్యార్థినులను అక్కడే ఉంచడంపై అధికారులను నిలదీశారు. దీనిపై జిల్లా అధికార యంత్రాంగం శింగరాయకొండకు వచ్చి ఎస్‌డబ్ల్యూఓ యు దానయ్య తహసీల్దార్ సిహెచ్ ఉషాను ఎండిఓ షేక్ జమీఉల్లాని కలిసి పరిస్థితిని వివరించారు. దీంతో ఏఎస్‌డబ్ల్యూఓ యు దానయ్య, ఆర్ఐ తన్నీరు తిరుమలరావు, వీఆర్వో తిరుమల, మహిళా కానిస్టేబుల్ భారతి హాస్టల్ వద్దకు వచ్చి విద్యార్థినులతో మాట్లాడారు. ఆ సమయంలో


హాస్టల్ మారుతున్న విద్యార్థినులు

అక్కడే ఉన్న హాస్టల్ వార్డెన్ జగదీశ్వరి విద్యార్థినులను ఎక్కడికి పోవద్దని, ఇక్కడే ఉండాలని, అన్ని వసతులూ తానే కల్పిస్తానని, బయటకు పోతే ఒప్పుకోనని అధికారుల ముందే బెదిరించింది. అధికారులు మొత్తం విద్యార్థులతో సమావేశమై జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలు చేయాల్సిన బాధ్యత అందరి మీద ఉందని, ఇక్కడ పనిచేస్తున్న వార్డెన్ జగదీశ్వరిని సస్పెండ్ చేయడం జరిగిందని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అప్పటికి అక్కడే ఉన్న జగదీశ్వరి విద్యార్థినులను ఫొటోలు తీస్తూ.. అక్కడికి వచ్చిన వారిని వీడియోలు తీసుకుంటూ ఇక్కడ నుంచి ఎవరూ వెళ్లవద్దని బెదిరిస్తూనే ఉంది. రెవెన్యూ, అధికారులు పోలీసులు పూర్తిగా రంగంలోకి దిగి విద్యార్థులకు నచ్చజెప్పి మండల కాంప్లెక్స్ లో ఉన్న బీసీ కాలేజీ బాలికల హాస్టల్కు రెండు ఆటోలలో లగేజీ తో సహా తరలించడం జరిగింది. ఇప్పటికే చాలాసార్లు వార్డెన్ జగదీశ్వరిని అధికారులు సస్పెండ్ చేయడం జరిగిందని, అయినప్పటికీ అధికారులు అంటే లెక్కలేకుండా ఉందని, ఈ విషయం అందరూ ప్రత్యక్షంగా చూశారని, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని ఏఎస్‌డబ్ల్యూఓయు దానయ్య విలేకరులకు వివరించారు.

ఇండియన్ పెట్రోల్ బంక్ తనిఖీ

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని పొదిలి రోడ్డులో ఉన్న ఇండియన్ ఆయిల్ బంకును బుధవారం నాడు తహశీల్దార్ పి.సింగారావు తనీఖీ చేశారు. తహశీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు కొండపిలోని పొదిలి రోడ్డులో ఉన్న వెంకటసాయి ఫిల్లింగ్ స్టేషన్ ను తనిఖీ చేశామన్నారు. పెట్రోల్ బంకులో ఆయిల్ సక్రమంగా ఉండే విధంగా, రికార్డులు సరిగ్గా ఉండే విదంగా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విఏఏ వెంకటనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా 'నెలకుర్తి'

ప్రజాశక్తి-పిసిపల్లి

బేస్తవారిపేటలో భారతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ నేషనల్ వైస్ ఛైర్మన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా పెదచెర్లోపల్లి మండలం, పెద్దన్నపల్లికి చెందిన నెలకుర్తి మాలకొండయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ కాశింవలి, ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ కసునూరి మౌలాలి, వైస్‌ప్రెసిడెంట్ మీరయ్య పాల్గొన్నారు.

74 బేళ్లు తిరుగుముఖం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి బుధవారం నాడు అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 478 ఉన్నాయని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి జువ్విగుంట క్లస్టర్ చెందిన గ్రామాలకు చెందిన రైతులు 478 బేళ్లు అమ్మకానికి వచ్చాయి. అందులో 404 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 74 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.195, సరాసరి ధర రూ.198.22 పలికిందన్నారు.

పేదల పాలిట వరం 'పింఛన్ కానుక'

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి-కనిగిరి

వైఎస్ఆర్ ఫించన్ కానుక పేదల పాలిట వరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలియజేశారు. కనిగిరి నగర పంచాయతీ పరిధిలోని 13వవార్డులో నూతనంగా మంజూరైన ఫించన్ కానుక లబ్ధిదారులకు నగదును ఆయన పంపిణీచేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీమేరకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫించన్ నగదును రూ.2750కు పెంచారన్నారు. రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులకు అందజేయటం జరుగుతుందని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రాంతంలో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలోపు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టటం జరుగుతుందని,నీటి సమస్య


పింఛన్ నగదు అందజేస్తున్న అబ్దుల్ గఫార్

పరిష్కారం కోసం పైప్‌లైన్ ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. కౌన్సిలర్ ఎస్‌డి రిజ్వాన, ఏఈ మాధవ, సచివాలయ సిబ్బంది షంషీర్, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

వర్గీకరణ సాధించి

మాదిగ అమరవీరులకు అంకితం చేస్తాం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలో మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు. కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీస్ ఇన్‌చార్జ్ ఆర్ కోటయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వర్గీకరణ పోరులో కొంతమంది అమరవీరులయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ అమలుచేస్తామని చెప్పిన బిజేపి ప్రభుత్వం 8 సంవత్సరాలైనా పట్టించుకోకపోవటం దారుణమన్నారు. మాదిగలపై చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్‌లో బిల్లుపెట్టి అమలుచేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వీడకపోతే మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు టి.ఏసు, జెపిరాజు, ఎన్.రాజు, ఆర్ ప్రకాశం, తిమోతి, బి ప్రభుదాస్ పాల్గొన్నారు.

కొండపి: జాతి కోసం ఎలాంటి స్వార్థం లేకుండా కష్టపడాలని మహాజన సోషల్‌లిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు రావినూతల చంద్రమాదిగ అన్నారు. బుధవారం నాడు కొండపిలో మాదిగ పాలెంలో అమరవీరులు దినోత్సవ సభ నిర్వహించారు. సభకు మహాజన సోషల్ లిస్ట పార్టీ నియోజకవర్గం నాయకులు పూనిరి క్రిష్ణఫర్ మాదిగ అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావినూతల చంద్రమాదిగ మాట్లాడుతూ అమరులైన వారు జీవించిన కాలంలో జాతికోసం శ్రమించిన తీరు అలాగే యుద్ధభూమిలో నిలబడి వారి ప్రాణాలను జాతికోసం తృణ పాయంగా వదిలిన తీరును గుర్తుంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో క్రష్ణఫర్ మాదిగ, చెందు మాదిగ, కోటయ్య మాదిగ, పూర్ణచంద్రరావు మాదిగ, కొమ్ము రోహిత్, జగన్, రాజేష్, జశ్వంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పించన్లు నూరు శాతం పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-జరుగుమల్లి



పించన్ల పంపిణీని పరిశీలిస్తున్న పీడీ

లబ్ధిదారులకు పింఛన్లు నూరు శాతం పంపిణీ చేయాలని డిఆర్‌డిఏ పీడీ జివి. వరప్రసాద్ గ్రామ వాలంటీర్లను ఆదేశించారు. మండలంలోని తూమాడు గ్రామ సచివాలయ పరిధిలో పింఛను పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో వాలంటీర్ల ద్వారా 90 శాతం పించన్లు పంపిణీ చేసినట్లు సచివాలయ కార్యదర్శి తెలిపారు. వీరి వెంట గ్రామ సచివాలయ కార్యదర్శి డి.మౌనిక, వెల్‌ఫేర్ సహాయకురాలు నరసమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం కోసం కృషి: గోలి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లాలో బీసీల సంక్షేమం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు అన్నారు. బీసీసెల్ జిల్లా అధ్యక్షునిగా వైసిపి అధిష్టానం ఆయన్ను ఇటీవల నియమించింది. ఈ సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, తాడి కృష్ణలత, పార్టీ నాయకులు షేక్ నాగూర్, పాల శ్రీను, బొట్లా సుబ్బారావు, వడ్డెర సంఘం నాయకులు తన్నీరు ఆంజనేయులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం, పాత శింగరాయకొండ శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ యోగానంద స్వామికి ఆర్చి నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రూ.ఆరు లక్షలతో చెన్నైకి చెందిన అప్పనబోయిన సంజీవరావు, అరుణ జ్యోతి దంపతులు ఈ నిర్మాణం చేయనున్నారు. వారి కుటుంబ సభ్యులు ఒంగోలు గోపాల్ నగర్‌కు చెందిన అప్పన బోయిన వీరాంజనేయులు, ఆంజనీదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో కృష్ణవేణి, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ చార్యులు, కమిటీ సభ్యులు గోకరాజు, పాపయ్యనాయుడు, రాజు, కోటేశ్వరిరాజు, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల విహారయాత్రకు విరాళం

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలోని మొగళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 చదువుతున్న విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రకు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి రూ.10 వేలు విరాళాన్ని పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, పాఠశాలల అభివద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విహారయాత్రకు సహకారం అందించినందుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

అమరవీరుల త్యాగాలు మరిచిపోలేం..

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మాదిగ అమరవీరుల త్యాగాలను మర్చిపోలేమని ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా కన్వీనర్ ఆదిమూలపు ప్రకాష్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ నందు మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కాపురం ఎంఎస్పి కన్వీనర్ పండింటి కాశీరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదిమూలపు లూకా, మున్నంగి లాజ లాజర్, సింగపోగు పోలయ్య, ఫిలిప్పు, శ్యామ్, సురేష్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సిఐ భీమానాయక్

ప్రజాశక్తి-మార్కాపురం



మాట్లాడుతున్న సిఐ భీమానాయక్

విద్యార్థులపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటారని మార్కాపురం సిఐ ఎం.భీమానాయక్ చెప్పారు. ఉన్నతంగా ఎదగాలంటే మత్తులాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. 'మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' (ఎంపిజె) ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారోద్యమం జరుగుతోంది. అందులో భాగంగా స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐ భీమానాయక్ మాట్లాడుతూ మూడు విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సోషల్ మీడియా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. మత్తు, మాదకద్రవ్యాలే కాకుండా ప్రేమ, చెడు స్నేహం మొదలైన వాటికి దూరంగా ఉన్నప్పుడే నిజమైన సక్సెస్ సాధించగలుగుతారన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) సర్కిల్ ఇన్స్పెక్టర్ రాగమయి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో వచ్చే దుష్పరిణామాలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వెన్నా కష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వాస్తవమైన సక్సెస్ ఎలా ప్రాప్తం అవుందో క్షుణ్ణంగా వివరించారు. ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ప్రభుత్వం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చేస్తున్న కషిని దష్టిలో ఉంచుకుని ఎంపిజె రాష్ట్రశాఖ రాష్ట్ర వ్యాప్తంగా సొంత నిధులతో యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ ఫిబ్రవరి 20 నుండి మార్చి 2వ తేదీ వరకు ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపిజె ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం తదితరులు మాట్లాడారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రంగ నాయకులు, కళాశాల ఎఓ బచ్చు ప్రభాకర్‌రావు, ఎన్‌ఎస్‌ఎస్, మీడియా ఇన్‌చార్జి పి అనిల్ కుమార్, వివిధ ఫ్యాకల్టీల అధిపతులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలు అప్రమత్తంగా ఉండాలి: సిఐ

పొదిలి: పాఠశాల, కళాశాల స్థాయి బాలికలు సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న మానసిక రుగ్మతల పట్ల అప్రమత్తంగా ఉండాలని పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యు.సుధాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని జువ్వలేరు సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావంతో సెల్ ఫోన్‌ల వినియోగం పెరిగి.. అవి సామాజిక రుగ్మతలకు కారణమవుతోందన్నారు. విద్యార్థులు తమ సమస్యలను పోలీసులకు గానీ, పాఠశాల ప్రిన్సిపాల్‌కు గానీ తెలియజేయాలన్నారు. ఒకటో సచివాలయం మహిళా పోలీస్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జునరావు, కేజీబివి ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన టిడిపి నేత 'ఇండ్లా'

ప్రజాశక్తి-మార్కాపురం



రవికుమార్‌రెడ్డిని వైసిపిలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఎదిగిన ఇండ్ల ఫౌండేషన్ అధినేత ఇండ్లా రవికుమార్‌రెడ్డి తన అనుచరులతో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సమక్షంలో వైసిపిలో బుధవారం చేరారు. వైసిపిలో చేరిన వారిలో ఇండ్లా వెంకటరెడ్డి, ఇండ్లా తిరుపతిరెడ్డి, ఇండ్లా సుబ్బారెడ్డి, తర్లుపాడు మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆశాపురం అంపయ్య, టిడిపి నేత వక్కలగడ్డ అనుచరుడు కలువ భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో పాటు ఆయన సోదరుడు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇండ్లా రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం పట్ల ఆకర్షితులై చేరుతున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం కోసం పనిచేస్తామని చెప్పారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్




ఎన్‌ఎస్‌పి కెనాల్ వద్ద పరిశీలిస్తున్న కమిషనర్

నాగార్జున సాగర్ కాలువలపై కార్పొరేషన్ సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండి సాగర్ నీరు ఒంగోలులోని జలాశయాలకు చేరేలా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. రామతీర్థం జలాశయం ద్వారా సాగర్ నీరు ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు వస్తున్న తీరును మంగమూరు సమీపంలోని ఎన్‌ఎస్‌పి కెనాల్ వద్ద బుధవారం ఆయన పరిశీలించారు. కార్పొరేషన్‌కు వాటాగా విడుదల చేసిన నీరు మధ్యలో ఎక్కడా చౌర్యానికి గురి కాకుండా గట్టి నిఘా పెట్టాలని ఇంజినీరింగ్ విభాగం సిబ్బందికి సూచించారు. అనంతరం సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను సందర్శించి నీటి రాక తీరును పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మరో రెండు వారాల్లో రెండు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను సాగర్ నీటితో నింపడం పూర్తి అవుతోందని చెప్పారు. తరువాత నగరంలోని 50వ డివిజన్ పరిధిలో ఉన్న నెహ్రూనగర్ సచివాలయాన్ని కమిషనర్ సందర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ రకాల సర్వేలు, ఆస్థిపన్ను, నీటిపన్నుల వసూళ్ల గురించి సచివాలయ సిబ్బందితో సమీక్షించారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి: యుటిఎఫ్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పిడిఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బాబురెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిలకు మొదటి ప్రాధానత్య ఓటు వేసి గెలిపించాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ నాగయ్య, ఎం శ్రీను కోరారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని బీసీ కాలనీలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయుకులు చెన్నయ్య, శ్రీనివాసరావు, నాగేంద్రబాబు, బాబుల నాయక్, భాస్కర్, రవి కుమార్, వెంకటేశ్వర్లు నాయక్, బాలు నాయక్, ప్రసాద్, రాంబాబు నాయక్, దీప్లా నాయక్, రంగనాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేనేజర్ పి.ఆసియా

సామాజిక భద్రతా పథకాలపై

అవగాహన పెంచుకోవాలి

ఏపీజీబీ మేనేజర్ పి.ఆసియా

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలపై అవగాహన పెంచుకోవాలని ఆంధ్రపగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ పి.ఆసియా పేర్కొన్నారు. బుధవారం పేర్నమిట్ట ఆంధ్రపగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాజాత ఆధ్వర్యంలో ప్రభుత్వం అందజేసే పథకాలపై పాటలు, నాటికల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'విజయశ్రీ'లో రాయితీపై వైద్యం

ప్రజాశక్తి-ఒంగోలు



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, విజయశ్రీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ డి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక విజయశ్రీ హాస్పిటల్‌లో బుధవారం తెల్లరేషన్ కార్డుదారులకు 50 శాతం రాయితీతో వైద్యపరీక్షలు చేశారు. 38 మంది ఓపి విభాగంలో రాయితీ పొందారని డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. అల్సర్ మరియు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షను 18 మంది, రక్తపరీక్షలకు 18 మంది వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఈ రాయితీ వైద్యపరీక్షలు చేస్తామని చెప్పారు.

ఎంజేపీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

2023-24 విద్యా సంవత్సరానికి జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలల్లో ఐదో తరగతి చేరదలచిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంజేపీ జిల్లా పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ కొమ్ము రాజారావు తెలిపారు. బుధవారం స్థానిక వెంకటాయపాలెం రోడ్డులోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 5 ఎంజేపి పాఠశాలల్లోని ఖాళీల వివరాలను ఆయన వెల్లడించారు. టంగుటూరులోని బాలుర పాఠశాలలో 40 ఖాళీలు, బాలికల పాఠశాలలో 20 ఖాళీలతో పాటు జిల్లాలోని మార్కాపురం, కనిగిరి, ఎర్రగొండపాలెం దరిమడుగు పాఠశాలల్లోని 5వ తరగతి ప్రవేశాలకు మొత్తం 120 ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. పాఠశాలల్లో చేరే విద్యార్థులు ఈ ఏడాది 4వ తరగతి పాసై ఉండాలని, బీసీ విద్యార్థులు 9 నుండి 11 సంవత్సరాల లోపు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 9 నుండి 13 సంవత్సరాల లోపు వయసు గల విద్యార్థులు అర్హులని తెలిపారు. విద్యార్థులు ఈ నెల 5 నుండి ఏప్రిల్ 4వ తేదీ లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న దాతలు

విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని పచ్చవ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రావూరి వినీల మెమోరియల్ ట్రస్టు, యస్‌బిఐ వాసు ఆధ్వర్యంలో పది మంది విద్యార్థులకు బుధవారం ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు డాక్టర్ మురళీకృష్ణారెడ్డి కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.పద్మావతి పాల్గొన్నారు.

కనిగిరి ఎమ్మెల్యేకి అసమ్మతి సెగ

- తలనొప్పిగా మారిన స్వపక్షంలోని విపక్షం

- అభ్యర్థిని మార్చాలంటున్న అసమ్మతి వర్గం



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం



దద్దాల అతిథిగృహంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు అసమ్మతి సెగ తాకిడి ఎక్కువైంది. స్వపక్షంలోనే విపక్షం తయారు కావడంతో ఆయనకు తలనొప్పిగా మారింది. రగులుతున్న అసంతృప్తి కాస్తా రచ్చకెక్కింది. ఈ ఎమ్మెల్యే మాకొద్దు అభ్యర్థిని మార్చకపోతే అపజయం తప్పదని అధిష్టానానికి తెగేసి చెబుతున్నారంటే విభేదాలు ఎవిధంగా తీవ్రస్ధాయికి చేరాయో ఇట్టే అవగతమవుతుంది.

తీవ్రస్థాయికి చేరిన విభేదాలు

కనిగిరి నియోజకవర్గ స్థాయి సమావేశం కనిగిరిలోని పంక్షన్ హాలులో మంగళవారం నిర్వహించాలని నిర్ణయించి నాయకులకు సమాచారం అందించారు..అసమ్మతి వర్గం ఎమ్మెల్యే నియంతృత్వపోకడపై సమావేశంలో నిలదీయాలని నిర్ణయించుకొన్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ఫంక్షన్ హాలు నుంచి తన నివాసంలోకి సమావేశాన్ని మార్చారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ భూమన కరుణాకర్‌రెడ్డి,రాజ్యసభ్యులు బీదా మస్తాన్‌రావు సమావేశానికి హాజరయ్యారు. అసమ్మతి వర్గం ఈ సమావేశానికి హాజరు కాకుండా పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి తమతో ప్రత్యేకంగా సమావేశం కావాలని కోరారు. ఎమ్మెల్యే నిర్వహించిన సమావేశంలోను కొంతమంది నాయకులు పార్టీపరిస్థితి అంత అనుకూలంగా లేదని నాయకుల దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. జిల్లానాయకులు అసమ్మతి వర్గం ఎమ్మెల్యే నిర్వహించిన సమావేశానికి రప్పించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం కావటంతో రెండో సమావేశంలో పాల్గొనక తప్పలేదు.

జడ్‌పిటిసి దద్దాల అతిథిగృహంలో అసమతి నాయకులతో సమావేశం

జిల్లా నాయకులు ,ఐప్యాక్ టీం సభ్యులు ఎమ్మెల్యే నివాసంలో జరిగిన సమావేశం, అసమ్మతి నాయకులు హనుమంతునిపాడు జడ్‌పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అసమ్మతి వర్గ సమావేశంలో కొంతమంది ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, సర్పంచులు ,వైసీపీ నాయకులు పాల్గొని తమపట్ల ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ వ్యవహరిస్తున్న నియంతృత్వ ధోరణిని గురించి జిల్లా నాయకుల దృష్టికి తీసుకుపోయారు.

అభ్యర్థిని మార్చకపోతే అపజయం తప్పదు

వచ్చే ఎన్నికల్లో కనిగిరిలో వైసిపి అభ్యర్థినిమార్చకపోతే అపజయం తప్పదని తామెవ్వరిమి ఎమ్మెల్యేకి మద్దతు ఇవ్వమని అసమ్మతి వర్గం ఖరా ఖండిగా తెగేసి జిల్లా నాయకులకు చెప్పడం కొసమెరుపు.

అధిష్టానం చర్యలపై చర్చ

కనిగిరి వైసిపిలో నెలకొన్న విభేదాలను చక్కబెట్టేందుకు అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో అనే దానిపై సర్వత్రా చర్చ సాగుతుంది. అసమ్మతి వర్గం మాత్రం అభ్యర్థిని మార్చకపోతే ఓడిస్తాం తెగేసి చెప్పిన వారిని దారిలోకి తీసుకువచ్చి ఎమ్మెల్యేకి అనుకూలంగా మార్చుతారా, లేక అభ్యర్థిత్వం మార్చుతారా ,ఎవరిపైన పార్టీపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా అని నియోజకవర్గంలో చర్చసాగుతుంది.

గృహసారథులు సామాజిక సేవకులు

రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు



మాట్లాడుతున్న మోపిదేవి వెంకటరమణరావు

ప్రజాశక్తి -రేపల్లె

గృహ సారథులు సామాజిక సేవకులని రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు తెలిపారు. పట్టణంలోని శ్రీ సీతారామ యోగిని కల్యాణ మండపంలో వార్డు కౌన్సిలర్లు, కన్వీనర్లు, వాలంటీరులు, గహ సారధులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా భలోపేతం చెయ్యాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడకూడదని నూతన పాలన విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉందన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి పథకాలు అందించాలనే ఆశయంతో గహ సారథులను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, వైసిపి నియోజకవర్గ పరిశీలకులు డైమండ్ బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగా, వైస్ చైర్మన్లు గుప్త, ప్రశాంత్, వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకష్ణమూర్తి, రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఓకు అభినందనలు



ఎంఇఓను సన్మానిస్తున్న పాఠశాలల కరస్పాండెంట్లు

ప్రజాశక్తి-వేటపాలెం

మండలంలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఇఓ నిరంజన్ బుధవారం మర్యాద పూర్వకం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఓ నిరంజన్ మాట్లాడుతూ పాఠశాలలకు రికార్డులు ప్రాణం లాంటివని, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అందరూ పరస్పరం సమన్వ యంతో పని చేస్తేనే మంచి ఫలితాలు రాబట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ సాయి స్కూల్ కరస్పాండెంట్, ప్రైవేటు పాఠశాలల మండల కన్వీనర్ షేక్ అక్బర్ సర్దార్, వాసవీ స్కూల్ కరస్పాండెంట్ భార్గవరాం, లిటిల్ స్కాలర్ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, అనుజ్ఞ స్కూల్ కరస్పాండెంట్ కష్ణారావు, ట్రిపుల్‌కె స్కూల్ కరస్పాండెంట్ సత్యవాణి, శ్రీ వివేక స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్, వికెవి స్కూల్ కరస్పాండెంట్ సుదీప్, సూర్య స్కూల్ కరస్పాండెంట్ సురేష్ పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులు సమాజానికి స్ఫూర్తి



ఎన్‌సిసి విద్యార్థులతో ప్రిన్సిపల్ రవికుమార్

ప్రజాశక్తి-చీరాల

ఎన్‌సిసి విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలతో సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సంతరించుకొని సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని చీరాల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రవికుమార్ తెలిపారు. చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్‌సిసి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను ప్రిన్సిపల్ రవికుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనూ రాణించాలన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వాటిని నిల బెట్టలన్నారు. మనం చేసే ప్రతి పనిలో మనదైన ముద్ర ఉండాలన్నారు. సుబేదార్ సంతోష్ కుమార్, హవల్దార్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి ఉండటం అరుదైన విషయమని తెలిపారు. చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు ఎన్‌సిసిలో చేరి వివిధ కార్యక్రమాలు నిర్వహించటం అభినంద నీయమన్నారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, పతకాలు బహూకరించారు. కేకులు కత్తిరించి ఎన్‌సిసి డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు డాక్టర్ బషీరా, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాసరావు, ప్రకాష్ రాజ్, ఎఓ ఫణికుమార్, ప్లేస్మెంట్ అధికారి బాజీ షాహిద్, ఎన్‌సిసి ఆఫీసర్ హరీష్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇసుక ధర తగ్గించాలని నిరసన



నిరసన తెలుపుతున్న స్థానికులు

ప్రజాశక్తి-అద్దంకి

ఇసుక సరఫరాకు అధిక ధరలు వసూలు చేయడాన్ని నిరసిస్తూ స్థానికులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అద్దంకి వద్ద గుండ్లకమ్మనది రీచ్ వద్ద ఇసుక సరఫరాకు జయప్రకాష్ వెంచర్ వారు ఇష్టమొచ్చినట్లుగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ నది రీచ్ నుంచి ట్రాక్టర్ ఇసుక బయటికి రావాలంటే రూ.3400 ఖర్చు అవుతున్నట్లు తెలిపారు.అధికారులు స్పందించి అధిక ధరలను నియంత్రించాలని కోరారు.



వాటర్ ప్లాంట్‌లో పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

వాటర్ ప్లాంట్‌లో పరిశీలన

రేపల్లె : వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా సుబ్బారావు తెలిపారు. పట్టణంలోని అరవపల్లి రోడ్డులోనున్న వాటర్ ప్లాంట్‌ను కమిషనర్ విజయ సారధి, మున్సిపల్ ఎఒ శ్రీకాంత్, వైస్ చైర్మన్లు ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్తాలతో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం వాటర్ శాంపిల్స్‌ను పరిశీలించారు. నీరు కలుషితం అవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాటర్ ప్లాంట్ సిబ్బందికి సూచించారు.

కరపత్రాలు ఆవిష్కరణ

రేపల్లె : స్థానిక అంబేద్కర్ భవనంలో ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నేషనల్ సెక్రటరీ అందే శ్యామ్ ఆధ్వర్యంలో భారత్ బచావో కరపత్రాలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆర్‌ఎస్ఎస్ బజరంగ్ దళ్, సంఘ పరివార శక్తులు ప్రశాంతంగా ఉన్న ప్రజలలో మతోన్మాదం రెచ్చగొట్టి ప్రజల మధ్య విభేదాలు పెట్టి అనేక అరాచకాలు సష్టిస్తున్నాయి. అంబేద్కర్ లౌకిక తత్వంతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించినట్లు తెలిపారు. అయితే ఆర్ఎస్ఎస్ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్న బిజెపి ప్రభుత్వం ఉన్న రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టాలని చూస్తున్నట్లు తెలిపారు. ఈనెల 3న భారత్ బచావో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దాసరి వెంకటేశ్వరరావు, దండమూడి సునీల్, ఉప్పూడి సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మోపిదేవి' ప్రత్యేక పూజలు

రేపల్లె : పట్టణంలోని ఏడవ వార్డులో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిర విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణాహుతి, శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు కౌన్సిలర్ రెడ్డి శివశంకరరావు, ఆకిశెట్టి నాగరాజు, ఘట్టమనేని శ్రీరామ్మూర్తి, గమ్మిడి మురళీకష్ణ, గమ్మిడి మహేష్, పుచ్చకాయల రవిశంకర్, పుచ్చకాయల రాంబాబు, భాస్కరరావు పాల్గొన్నారు.

చేనేత పట్ల చిన్నచూపు

ప్రజాశక్తి -భట్టిప్రోలు

కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయంలో ఆర్ఐ శివరామకష్ణకు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగం పెద్దదని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 2 లక్షల మంది చేనేత కార్మికులు పనిచేస్తున్నారు. ఈ రంగంపై దీనిపై ఆధారపడి మరో 2 లక్షల మంది పరోక్షంగా జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం రూ. 200 కోట్లు మాత్రమే కేటాయించడం చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయటమేనని తెలిపారు. రూ.2 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే జిఎస్‌టి కారణంగా నూలు ధరలు పెరిగి కార్మికులకు ఉపాధి లేకుండా పోయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు నాగ మల్లేశ్వరరావు, బాలకష్ణ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన ఐటి సోదాలు..

ఆందోళనలో పొగాకు వ్యాపారులు

ప్రజాశక్తి-టంగుటూరు

పొగాకు వ్యాపారులే టార్గెట్‌గా మంగళవారం ఉదయం నుండి జరుగుతున్న ఆదాయ పన్ను శాఖ అధికారుల సోదాలు బుధవారం సాయంత్రం వరకూ కొనసాగాయి. స్థానిక ఒంగోలు రోడ్డులోని గుత్తా వెంకటసుబ్బయ్య కంపెనీతో పాటు జమ్ములపాలెం పొగాకు వ్యాపారి రావూరి ప్రవీణ్ నివాసం, కంపెనీలలో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొంత నగదుతో పాటు పలు విలువైన దస్త్రాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఐటీ అధికారుల దాడులతో స్థానికంగా ఉన్న పలువురు పొగాకు బడా వ్యాపారులు సమాచారానికి సైతం దొరక్కపోవడం గమనార్హం. గత రెండేళ్లుగా మన దేశ పొగాకుకు ఇతర దేశాలలో మంచి డిమాండ్ ఉంది. మన ప్రాంత పొగాకు కోసం ఇతర దేశస్థులు పోటీపడి మరీ మధ్యవర్తుల ద్వారా భారీగా కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పొగాకు అక్రమ వ్యాపారాన్ని



అయ్యవారయ్య కంపెనీ వద్ద గస్తీలో ఉన్న స్పెషల్ పార్టీ పోలీసు

నివారించేందుకు బోర్డు నుండి విజిలెన్స్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. అయితే ఇప్పటికే టంగుటూరుకు చెందిన పలువురు బడా వ్యాపారులు ఈ ప్రాంత పొగాకు రైతుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని.. పొగాకును అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేసినట్లు కూడా అనుమానిస్తున్నారు. ఐటీ అధికారులు పక్కా సమాచారంతోనే పొగాకు వ్యాపారులను టార్గెట్ గా చేసుకుని దాడులకు దిగినట్లు టంగుటూరు ప్రాంతంలో విస్తతంగా చర్చ నడుస్తోంది.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

వేటపాలెం రైల్వేస్టేషన్ వద్ద ఘటన

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక రైల్వే స్టేషన్ వద్ద లూప్‌లైన్‌లో గూడ్స్ రైలు బుధవారం పట్టాలు తప్పింది. విజయవాడ నుండి గూడూరు వైపు మూడో ట్రాక్‌కు సంబందించిన పట్టాలు, సిమెంట్ దిమ్మలు తరలించడానికి మంగళవారం రాత్రి బాపట్ల నుండి బయలుదేరి వేటపాలెం ట్రాక్ రిపేరులో ఉండడంతో లూప్‌లైన్‌లోనే గూడ్స్‌ను ఉంచారు. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో గూడ్స్‌ను లైను నుండి మెయిన్ ట్రాక్ ఎక్కించే సమయంలో రెండు బోగీలు పట్టాల నుండి కిందకు దిగాయి. వెంటనే అప్రమత్తమైన పైలెట్ రైలును ఆపివేశారు. సమాచారం అందుకొన్న రైల్వే ఆఫీసర్స్, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొన్నారు .రైల్వే అధికారులు, సాంకేతిక సిబ్బంది బోగీలను పట్టాలు ఎక్కించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ ఘటనతో కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ ఘటనపై రైల్వే అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. పట్టాలు తప్పిన ప్రాంతంలో అంటే లూప్‌లైన్ ప్రాంతంలో ఎలాంటి పనులు జరగకపోయినా పట్టాలు తప్పడంలో గల ఆంతర్యం అంతుపట్టలేదు.

గత సంవత్సరం ఏప్రియల్ 18 తేదిన ఇదే ప్రాంతంలో విజయవాడ నుండి చెన్నై వెళ్ళే గూడ్స్ పట్టాలు తప్పింది. ఇటీవల స్టేషన్‌కు కూతవేటు దూరంలో కరెంట్ వైరు తెగి



పట్టాలు తప్పిన దృశ్యం

పట్టాలపై పడింది. అర్ధరాత్రి సమయం కావడం వలన ఏలాంటి ప్రాణనష్టం జరగలేదు. వేటపాలెం రైల్వే స్టేషన్ వద్ద తరచూ ప్రమాదాలు సంబవించడం పట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు నిర్వహణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టేందుకు శాఖపరమైన కఠినచర్యలతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విలేకరిపై రైల్వే సిబ్బంది దౌర్జన్యం

పట్టాలు తప్పిన గూడ్స్ రైలును ఫొటోలు తీస్తున్న ఓ పత్రిక (ప్రజాశక్తి కాదు) విలేకరిని రైల్వే సిబ్బంది దుర్భాషలాడారు. ఫొటోలు తీయడానికి వీల్లేదు అంటూ చేతిలోని సెల్‌ఫోనును లాక్కోన్నారు. దీంతో ఆ విలేకరి రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

ఇల్లు కట్టలేదని పింఛన్ ఆపేస్తారా.?

టిడిపి నాయకులు నరేంద్ర వర్మ

ప్రజాశక్తి-బాపట్ల

జగనన్న కాలనీలో పేదలకు ఇచ్చిన స్థలాల్లో ఇంటి నిర్మాణం చేపట్టలేదని వద్ధాప్య పెన్షన్ ఆపేస్తారా? అని టిడిపి బాపట్ల నియోజకవర్గ బాధ్యులు వేగేశన నరేంద్ర వర్మ బుధవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. బాపట్ల పట్టణం, 5వ వార్డు సచివాలయం, రైలుపేటకు చెందిన నిరుపేద మహిళ జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకోలేదని పెన్షన్ ఆపేసి అధికారులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. అసలే పూట గడవని పేదలని, అలాంటి వాళ్లు ఎలా ఇళ్లు కట్టుకుంటారని యోచించకుండా కేవలం స్థలం మాత్రమే ఇచ్చి ఇళ్లు కట్టుకోవాలని బలవంతం చేస్తూ సంక్షేమ పథకాలు ఆపేస్తారా.? అని మండిపడ్డారు. జగనన్న కాలనీల్లో కనీస వసతులు లేవని, ఇళ్ల కట్టుబడికి నీళ్లు లేవని, కాలనీల్లో అంతర్గత రహదారులు సక్రమంగా లేవని, వర్షాలు కురిస్తే ఆ స్థలాలు నీట మునిగిపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వమే అందరికీ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి, నేడు వారినే ఇళ్లు కట్టుకోవాలని బలవంతం చేయడం దారుణమన్నారు. వారికి అందాల్సిన సంక్షేమ పథకాలకు, జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలకు లింకుపెట్టడం ఏమిటన్నారు. అధికారులు తక్షణమే స్పందించి నిలిపివేసిన పెన్షన్‌లు ఇవ్వాలన్నారు.

రాజకీయ నాయకుల

విగ్రహాలకు ముసుగు వేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో బహిరంగ ప్రదేశాలలో రాజకీయ నాయకుల విగ్రహాలు, ఫొటోలు కనిపించకుండా వాటికి ముసుగు వేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి. లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనా బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకాశం భవనం నుంచి ఆయన పాల్గొన్నారు. ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఈ ఎన్నికలు ముగిసేలా అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని సిఇఒ ఆదేశించారు.అనంతరం



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఈ విషయాలపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పాఠశాలల పనివేళలలో వాటి ప్రాంగణాలను ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితులలోనూ వినియోగించుకోకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయులకు తగిన అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా ముగించాలని ఆయన చెప్పారు. బ్యాలెట్ పేపర్లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట బందోబస్తు కల్పించి, సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి వాటికి సంబంధించిన పూర్తి అవగాహన కల్పించేలా డివిజన్ స్థాయి శిక్షణా కార్యక్రమాలపై దష్టి పెట్టాలని ఆయన చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను, కోడ్ ఉల్లంఘన విషయాలను కలెక్టరేట్లో 24 గంటలూ పనిచేసేలా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెం.1077 కు ఫోన్ ద్వారా తెలియజేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జెసి ఎం. అభిషిక్త్ కిషోర్, ఏఎస్‌పి కె. నాగేశ్వరరావు, డిఆర్‌ఒ బి. చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, జడ్పీ సిఇఒ బి. జాలి రెడ్డి, డిఇఒ పి.రమేష్, ఎస్‌డిసిలు సరళా వందనం, గ్లోరియా, ఉమాదేవి, శ్రీదేవి, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న సాల్మన్‌రాజు

కలెక్టర్‌ను కలిసిన సాల్మన్‌రాజు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె.సాల్మన్‌రాజు నియమితులయ్యారు. సర్వజన హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్‌తో కలిసి ఆయన బుధవారం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సాల్మన్‌రాజు ప్రస్తుతం పార్మాకాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఒడిగా ఉన్నారు.



నిరసన తెలుపుతున్న కాంట్రాక్టర్

పాఠశాల మరుగుదొడ్లకు తాళం

బిల్లులు చెల్లించలేదని వాపోతున్న కాంట్రాక్టర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని పందివానిపల్లిలో గల ఎంపిపిఎస్ పాఠశాల మరుగుదొడ్లకు తాళం వేసి వాటిని నిర్మించిన కాంట్రాక్టర్ ఏడుకొండలు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల పాలైనట్లు వాపోయాడు. నాలుగేళ్ల క్రితం పందివానిపల్లిలో గల ఎంపిపిఎస్ పాఠశాలలో చిన్నపాటి కాంట్రాక్టర్ అయిన ఏడుకొండలు రూ.2.60 లక్షలు ఖర్చు పెట్టి మరుగుదొడ్లు నిర్మించాడు. నిర్మించిన నాటి నుంచి ఇప్పటి వరకు బిల్లులు చెల్లించాలని కోరుతూ అధికారులను వేడుకుంటున్నాడు. బిల్లులు రాక మనస్తాపం చెందిన ఏడుకొండలు తాను నిర్మించిన మరుగుదొడ్లకు తాళం వేసి తన నాలుగు సంవత్సరాల కుమారునితో మరుగుదొడ్ల దగ్గర నేల మీద కూర్చొని నిరసన తెలిపాడు.

ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేస్తాం..

డిపో మేనేజర్ మోహనరావు

ప్రజాశక్తి-ముండ్లమూరు

విద్యార్థుల కోసం వినుకొండ డిఎంతో మాట్లాడి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయిస్తామని అద్దంకి ఆర్‌టిసి డిపో మేనేజర్ మోహనరావు తెలిపారు. ఈదర పాఠశాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో అద్దంకి ఆర్‌టిసి డిపో మేనేజర్ మోహనరావు శుక్రవారం ముండ్లమూరు మండలంలో పర్యటించారు. ఈదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలకు రావటానికి పడుతున్నటువంటి ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డిఎం మోహనరావు మాట్లాడుతూ అద్దంకి నుండి బొప్పూడివారిపాలెం, మారెళ్ళవారిపాలెం, కొమ్మారం, గ్రామాలకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు దూరం ఉంటుందని, వినుకొండ నుండి 18 కిలోమీటర్లు మాత్రమేనని, వినుకొండ డిఎంతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీనివాసరెడ్డి. సిపిఎం నాయకులు తోట తిరుపతిరావు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు

100 శాతం వసూలుచేయాలి

డివిజనల్ పంచాయతీ అధికారి కందిమళ్ల శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పంగులూరు

ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ నెల 15 లోపు ఇంటి పన్ను 100 శాతం వసూలు చెయ్యాలని డివిజనల్ పంచాయతీ అధికారి కందిమళ్ళ శ్రీనివాసరావు అన్నారు. పంగులూరు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి పన్నులు, ఇతర పన్నులు వసూలు చేయాలని చెప్పారు. ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో గల ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లు కచ్చితంగా నిర్వహించాలని తెలియజేశారు. దీనిలో భాగంగా పంగులూరు షెడ్డును సందర్శించి.. అక్కడ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని క్లాప్ మిత్రులకు వివరించారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

తప్పనిసరిగా గ్రామస్తుల నుండి తడి చెత్త , పొడి చెత్త వేరు వేరుగా సేకరించుకుని షెడ్డు వద్ద వాటిని ప్రాసెస్ చేయవలసిందిగా తెలియజేశారు. అన్ని గ్రామ పంచాయతీలో వంద మైగ్రేన్ కంటే ఎక్కువ ఉన్న ప్లాస్టిక్‌ని నిషేధించాలన్నారు. సమావేశంలో పంగులూరు యుఓఆర్‌డి. బి రాంబాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డిఎంఎఫ్ పనులు త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) ద్వారా చేపట్టిన పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ ఆదేశించారు. వీటి కేటాయింపు, పురోగతిపై బుధవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు డి.ఎం.ఎఫ్. ద్వారా మొత్తం 2341 పనులకు అనుమతులు మంజూరు చేయగా వీటిలో 1103 పనులు పూర్తి అయ్యాయని, మిగతావి వివిధ స్థాయిలలో ఉన్నాయని అధికారులు వివరించారు. సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాధరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఆర్ అండ్ బి. ఎస్ఈ విజయరత్నం, సిపిఒ డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.